# జిలికై రాజ్యం

## మంధా భానుమతి

తెల్లగా తెల్లారి మూడు గంటలయింది. పిల్లల్ని స్కూళ్ళకి పంపించి, తాము ఆఫీసులకి పరుగెత్తడానికి భాగ్యనగరంలో సగం నాభా అష్టావధానం చేస్తున్నారు. సూర్యుడు వసంతంలోపే గ్రీష్మ ప్రతాపాన్ని చూపిస్తుంటే, బస్టాపుల్లో, స్కూటర్లమీద... కాలినడకన వెళ్ళే ప్రజలు వేడి తట్టుకోలేక ఆపసోపాలు పడుతున్నారు.

జూబిలీహిల్స్‌లో అత్యంత ఆధునాతమైన ఒక భవనంలోని మేడమీది గదుల్లోకి మాత్రం ఇంకా సూర్యుడికి ప్రవేశం దొరకలేదు, రెండు పొరల మంద పాటి తెరలు అద్దాల కిటికీలని మూసేసి అడ్డగిస్తుంటే. హాల్లో, హాలంత పడగ్గదిలో... ఏసీ ఫుల్‌గా పెట్టేశారు. మేడంతా వణికెత్తించే చలి... శీతాకాలంలో అర్ధరాత్రి లాగా ఉంది.

సురేఖ తలుపు చప్పుడవకుండా తీసి, తొంగి చూసింది. విశాలమైన మంచంమద మెత్తని పరుపులో కూరుకుపోయిన సినతార 'శిప్రాఖాన్' అప్పుడే కదులుతోంది.

''అమ్మయ్యా! ఫరవాలేదు... ఇంకా అరగంటి ఉంది అమ్మగారు తయారవడానికి'' అనుకుంటూ సురేఖ గదిలోకి వచ్చి కిటికీకి ఉన్న తెరలని తొలగించింది.

''అబ్బా! అప్పుడేనా... కంట్లో పడుతోంది వెల్తురు... మూసెయ్యి...'' కీచుగొంతుతో అరిచింది శిప్రాఖాన్. రాత్రి పార్టీ నుంచి వచ్చేసరికి రెండయింది.

అభిమానులు అనుకోకుండా కోరిన కోరికకి పొంగి పోయి, రెండు పెగ్గులు ఎక్కువే లాగించింది. దాంతో విపరీతమైన హాంగోవరు... తలనొప్పి. తెరిచిన కళ్ళు మూసుకుపోతున్నాయి.

''మేడమ్... పదిన్నరకి రామోజీలో షూటింగ్ ఉంది. ఇంక గంటే ఉంది. మేకప్ కార్లో చేసినా...'' గది తలుపు తీసి, బేరర్‌కి సైగ చేసింది సురేఖ. కాఫీ సరంజామా దొర్లించుకుంటూ వచ్చి, బల్లని వదిలేసి వెళ్ళిపోయాడు బేరర్.

నల్లగా పొగలు కక్కుతున్న కాఫీని కప్పులోకి వంపి, ఒక పాకెట్ షుగర్ ఈక్వల్ వేసి కలిపి అందించింది సురేఖ. గునుస్తూనే లేచి, దిండుకి ఆనుకుని కూర్చుని కాఫీ కొద్ది కొద్దిగా చప్పరిస్తూ తాగింది శిప్రాఖాన్.

''మైగాడ్! ఇంకొంచెం ముందే ఎందుకు లేపలేదు... ఛలో...!'' ఒకే అంగలో బాత్రూంలో దూరి, పళ్ళు బర బరా తోమి, మొహం లక్స్ సబ్బుతో సుతారంగా తోమేసుకుని, బదులుగా ఉండే కోటు తగిలించుకుని, మూడేసి మెట్లు చొప్పున మేడ దిగి పోర్టికోలో ఉన్న ఇన్నోవాలో వచ్చి పడింది శిప్రామేడమ్.

అప్పటికే సురేఖ, మేడంగారి పిఏ, ఇంట్లో అందరికీ పనులు పురమాయించి కావలసినవన్నీ వేన్లో సర్దించి, డ్రైవర్ని తయారుగా ఉంచింది.

''నీకు తెలుసుకదా సురేఖా... ఈ పిక్చర్‌లో ముగ్గురు హీరోయిన్లు... మనం వన్ మినిట్ లేట్ చేసినా ఏదో ఒక హీరోయిన్ ఎగరేసుకుపోతుంది. అంత కాంపిటీషన్... ముందే లేపాల్సింది'' సురేఖ బౌల్‌లో కలిపి ఇచ్చిన కార్న్‌ఫ్లేక్స్ తింటూ నిష్టూరం వేసింది మేడమ్. మధ్యలో జుట్టు వెనక్కి పడేట్లు తలవిదిలిస్తూ.

''మీకు కాంపిటీషన్ ఎవరు మేడమ్... మీరున్నారంటేనే నెలముందే అడ్వాన్స్ బుకింగ్ అయిపోతాయి పిక్చర్స్'' అంది సురేఖ.

సురేఖ మాటలకి పెదవులు విప్పీవిప్పకుండా నవ్వింది శిప్రాఖాన్.

శిప్రాఖాన్ ఐటంసాంగ్ డాన్సర్. ప్రతీ తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో ఆమె డాన్స్ తప్పకుండా ఉండాల్సిందే. తెరమీదికి వచ్చిందంటే చాలు... హాలు హాలంతా ఈలలు, చప్పట్లు, డాన్సులు. ఒక్కో డాన్స్‌కి కోటి రూపాయలు తీసుకుంటుందని వినికిడి. ఆవిడ కాల్షీట్ కుదరాలంటే సంవత్సరం ఆగాలని చెప్పుకుంటారు జనం.

తినడం పూర్తయ్యాక, ఎదురుగా ఉన్న సీటుమీదికి మారింది శిప్రా. అక్కడ ఒక మేపక్ రూం ఉంది. మేకప్ మాన్ అన్ని సామాన్లూ తయారుగా పెట్టుకుని ఉన్నాడు.

శిప్రాఖాన్ మెర్సిడెజ్ వాన్‌ని తనకి అనుకూలంగా చేయించుకుంది. వెనుక సోఫా కమ్ బెడ్. ఒక పక్క మేకప్, డ్రెస్సింగ్ రూం... ఇంకో పక్క డైనింగ్ ఏరియా.

మేకప్ చూస్తుంటే కళ్ళుమూసుకుని ధ్యానం చెయ్యసాగింది శిప్రాఖాన్. మనసులో ఇంకేమీ ఆలోచనలు రానియ్యకుండా కనులముందు ఏది కనిపిస్తే దాన్ని చూడ్డం... సాధారణంగా శిప్రాకి తన అభిమానుల కరతాళధ్వనులు చేసే చేతులే కనిపిస్తుంటాయి. అవే చూస్తూ ముఖాన్ని ప్రసన్నంగా ఉంచుకుంటుంది. లేకపోతే ముడతలు పడతాయని హెచ్చరిస్తాడు మేకప్‌మేన్.

మేకప్ అయ్యాక, సీనుకి తగినట్లు తీర్చిదిద్దిన కనుబొమ్మలు, కనురెప్పలు, గోళ్ళు తగిలించి మేకప్‌మేన్ తప్పుకుని, డ్రైవర్ పక్కకి వెళ్ళిపోయి, మధ్యలో పార్టిషన్ వేసేశాడు ఒక స్విచ్ నొక్కి.

శిప్రాఖాన్ డాన్స్ డ్రస్ వేసుకుని, పైన బురఖా తగిలించి కూర్చుంది. సరిగ్గా అప్పుడే రామోజీ ఫిల్మ్ సిటీ గేట్లోకి వెళ్ళింది కారు.

కారు ఆగగానే పదిమంది వచ్చేశారు బిలబిలా. అసిస్టెంట్ డైరెక్టర్ స్వయంగా వచ్చిమేడంని రిసీవ్ చేసుకున్నాడు.

''సెట్ అంతా రెడీ మేడం. జూనియర్ ఆర్టిస్టలు, కొరియోగ్రాఫర్ మీకోసమే వెయిటింగ్. ఇటుపక్కగా నడవండి'' చెట్లనీడలోంచి నడిపించాడు ఏ.డీ. ఒక అటెండర్ వచ్చి గొడుగు పట్టాడు.

మేడంగారి కోసమే వేచి చూస్తున్న సెట్లో ఒక్క సారిగా కలకలం మొదలయింది. షెడ్‌లు అన్ని సరి చూసుకుని, షూటింగ్ మొదలుపెట్టారు.

శిప్రాఖాన్ బురఖా తొలగించింది. దారంపోగులంత పేలికలు వేళ్ళాడుతున్న, శరీరాన్ని అంటిపెట్టుకున్న నిక్కరు, స్ట్రాప్‌లెస్ టాప్‌తో నాట్యం మొదలుపెట్టింది శిప్రాఖాన్.

ముందురోజు రిహార్సల్‌లో అద్భుతంగా చేసినదే మరి. ఇంక చూసుకునేదేముంది... ఇరవైమంది ఆడవాళ్ళు, ఇరవైమంది మగవాళ్ళు... రంగురంగుల డ్రస్సులు, మేడం దుస్తులకి అనుగుణంగా వేసుకుని పాటకి అనుగుణంగా శరీరాన్ని తిప్పుతూ సహకారం అందిస్తున్నారు.

ఒకే ఒక్క టేక్‌లో నాట్యం పూర్తయిపోయింది. మేడం ఉంటే జూనియర్‌లు కూడా అడుగులు తడబడకుండా చేసేస్తారు. అదే ఊపులో హిందీ, తమిళ సినిమాలక్కూడా షూటింగ్ అయిపోయింది.

ఒక్కసారిగా షూటింగులో ఉన్నవాళ్ళందరూ చప్పట్లు... నవ్వుతూ అందరికీ అభివాదం చేసి, కార్లోకి వచ్చిపడింది అలసిపోయి మేడం. సురేఖ చల్లని షుగర్‌లెస్ కూల్‌డ్రింక్ అందించింది. అప్పుడు టైమ్ ఆరున్నర. మధ్యాహ్నం తిన్న సాలడ్, సాండ్‌విచ్ ఎప్పుడో అరిగిపోయాయి.

సోఫా కం బెడ్‌లో విశ్రాంతిగా పడుకుని ఆలోచిస్తోంది శిప్రాఖాన్. కడుపునిండా తనకి కావలసిన ఆహారం తిని వారం పైనే అయింది. కాళ్ళూ చేతులూ, నడుం కదలమని మొరాయిస్తున్నాయి.

చల్లని కీరా ముక్కలు కళ్ళమీద ఉంచి, మేడం శరీరాన్ని నెమ్మదిగా మసాజ్ చెయ్యసాగింది సురేఖ.

''ఈ రాత్రి పూర్తిగా మీ స్వంతం మేడం. ఏమీ అప్పాయింట్‌మెంట్స్ లేకుండా అడ్జస్ట్ చేశాను. భోజనం కూడా ఇంట్లోనే. మీకిష్టమైన ఐటమ్స్ చేయిస్తున్నాను'' అంది సురేఖ.

కృతజ్ఞతగా చూసి శిప్రాఖాన్.

❖ ❖ ❖

శిప్రాఖాన్ ఇంట్లో ప్రెస్ మీట్. ప్రముఖ పత్రికల విలేఖరులూ, టీవీ ఛానల్స్ ప్రతినిధులూ సమావేశమయ్యారు. స్టాఫ్ అందరికీ కాఫీలు, ఫలహారాలూ అందిస్తున్నారు.

వచ్చిన వారందరికీ కుతూహలంగా ఉంది. ఈ ప్రెస్ మీట్ ఎందుకా అని. శిప్రాఖాన్‌కి నలభై ఐదేళ్ళు దాటి ఉంటాయి. ఆవిడ వయసు తన నోటితో చెప్పకపోయినా... అందరికీ తెలిసిందే! అయినా పది సినిమాలు చేతిలో ఉన్నాయి... మంచి ఫామ్‌లో, పీక్ ఉంది. మామూలుగా మీడియావాళ్ళని ఆమడ దూరంలో ఉండే మేడమ్... ఇప్పుడు... అందరికీ అదే సందేహం.

జనంలో అదే ఆకర్షణ... ఏమాత్రం తగ్గలేదు. కాకపోతే దుస్తుల్ని ఇంకొంచెం పొదుపుగా వాడుతోంది... డిజైనర్ సలహాతో!

''మేడమ్ వస్తున్నారు'' సురేఖ చేతిలో పెన్ను, పాడ్‌తో వచ్చింది.

గుసగుసలన్నీ ఆగిపోయాయి.

''వావ్! శిప్రాఖానే?'' ఎవరికీ నమ్మబుద్ధికాలేదు. జండా మువ్వన్నెలకి తోడు పసుపు గులాబీ రంగులు కూడా కలిసిన అంచుచ, మధ్యలో సూర్యుని బొమ్మలు ఉన్న మల్లెపువ్వులాంటి ఖాదీ చీర నిండుగా కట్టుకుని, పొడుగుచేతుల తెల్లని బ్లౌజుతో, చిన్న ముడితో, నుదుటి మీద ఎర్రని కుంకంబొట్టుతో నవ్వుతూ, రెండు చేతులూ జోడించి నస్కరిస్తూ వచ్చింది శిప్రాఖాన్.

సినిమాల్లో కంటే చాలాబాగుంది. అవకతవక కృత్రిమ అలంకరణలేమీ లేవు. భారత స్త్రీకి ప్రతీకలా ఉంది. అదాటుగా చూస్తే గుర్తుపట్టేట్టు లేదు.


అందరూ ఆశ్చర్యంగా చూస్తూ లేచి నుంచున్నారు. కూర్చోమని సైగచేసి, పొందిగ్గా మైకు చేతిలోకి తీసుకుంది శిప్రాఖాన్.

''మీరు అందరూ పిలవగానే వచ్చినందులకు మెనీ మెనీ థాంక్స్. ఈ సమావేశం ఏర్పరచుటకు కారణం... నేను సినీ ఫీల్డ్ నుండి విరమణ తీసుకుందామని నిశ్చయించుకున్నాను''

## దీపం

ఆకాశం నుంచి రాలిపడుతున్న
వెండిపూల వెలుగులు
చిన్నారి పాపల చిరునవ్వులై
ఇంటికి దీపాలై వెలగాలి
కరుడుగట్టిన దానవత్వాన్ని
కరుణతో చేరదీసి
మంచితనం మానవత్వం నింపి
మహోజ్వల ఉనికిని
నీరాజనాలందించి
నీవు ప్రమిదవై వెలుగుతూ
నీతోపాటు మరికొన్ని
ప్రమిదల్ని వెలిగించి
లోకమంతా వెలుగులు పంచుతావు
నీ త్యాగానికి మారుపేరే
మమతల రూపాలు
తొలి కిరణాల ఉషకాంతులతో
నూతనత్వానికి ఉత్తేజమందించి
నీవు వచ్చే దారంతో
ప్రేమ దీపాలు వెలిగించి
కొత్త వెలుగులు నింపిన
ఇంటింటి దీపానివి
నీవు కొవ్వొత్తిలా కరిగిపోతూ
బాధను చిరునవ్వుతో భరిస్తూ
ఉజ్వల కాంతిని ప్రసరించే నీ కాంతులు
లోకానికి దారి చూపే వెలుగులు
చీకటిని చీల్చుకొని చిరుదీపానివైనా
త్యాగానికి ప్రతిరూపంగా నిలిచిపోతావు
అణువణువు దాగిన
అహంకార తిమిరాన్ని పారద్రోలి
మంచికి మానవత్వానికి
మెరుగులుదిద్దే
ఆరని జ్యోతివి - అందరికీ ఆశాజ్యోతివి
నీ వెలుగులే మాకు దీపావళి
నీ రాక మాకుకావాలి
నిమీలిత నేత్రావళి
నీవు వచ్చేదారిలో
ఆత్మీయానుబంధాలు
అనురాగాల శ్రేయోభిలాషులు
ప్రజాహితవులై స్ఫూర్తిదాతలుగా
నీకు స్వాగతం పలుకుతున్నాం
నీ రూపం శాశ్వతం.
అందుకే నువ్వు దీపానివి.

తాటికోల పద్మావతి



ఒక్కసారిగా రకరకాల ధ్వనులు... కొంతమంది అప్రయత్నంగా లేచి నిలబడ్డారు.

దేశంలో... ముఖ్యంగా రాష్ట్రంలో అత్యధిక ఫాలోయింగ్ ఉన్న డాన్సర్... హీరోయిన్‌లు అనేకమంది వస్తున్నారు... నాలుగయిదు సినిమాలకే మరుగున పడిపోతున్నారు. కానీ శ్రిప్రాఖాన్, అవిచ్ఛిన్నంగా ఇరవై సంవత్సరాలనుంచి సినీ ఫీల్డ్‌ని ఏలుతోంది. ఒక్కో సినిమాకీ, హీరోయిన్‌కంటే కూడా అధిక పారితోషికం తీసుకుంటుందని వినికిడి. అటువంటిది ఇప్పుడు... ఉన్నట్లుండి ఈ నిర్ణయం ఎందుకో... ఒకవేళ బుకింగ్స్ తగ్గిపోయాయా? అదే అనుమానం అందరికీ.

''అబ్బే! ఏమీ తగ్గలేదు... ఇంకా నిర్మాతలు క్యూలో ఉంటున్నారు. ఇప్పుడు ఉన్న ఆఖరి పిక్చర్ నా వెయ్యి ఒకటో ఫిల్మ్. దాంతో ఆపేద్దామని నిర్ణయం తీసుకున్నాను''మీడియా వాళ్ళ మదిలో మెదులుతున్న ప్రశ్నలకి జవాబు చెప్పింది శ్రిప్రా.

''మీ అఖిలభారత ఫాన్స్ సంఘాలూ అల్లాడిపోవా మేడం?'' టీవీ పంథొమ్మిది నూనూగు మీసాల యువకుడు అడిగాడు. అప్పుడే అతని కళ్ళలో తడి. మేడమ్‌లేని సినిమాని ఊహించుకోలేకపోతున్నాడతను.

శ్రిప్రాఖాన్ తన వీరాభిమానిని అభిమానంగా చూసింది. ఆప్యాయంగా చూసింది. తల కొద్దిగా వంచి ఆలోచించింది. కనుబొమ్మలు పైకి లేపి అరనవ్వు నవ్వింది.

''అదే అభినయం... కాకపోతే, ఇప్పుడు పూర్తిగా వేరే ఆహార్యం. అయినా అభిమానుల గుండెల్లో గుబులు పుట్టించకమానదు'' ఒక నడివయసు విలేఖరి అనుకున్నాడు మనసులో.

''ఇప్పుడు తెరమీద కాదు... నేరుగానే అభిమానుల మధ్యలోకి చొచ్చుకునిపోతాను. మోహనకృష్ణుని వేణుగానంవలే ప్రజల హృదయాలలో తిష్ఠ వేస్తాను'' మృధు మధురమైన కంఠంతో అంది శ్రిప్రా.

''అదెలా మేడం? మనుష్యరూపంలో అది సాధ్యం కాదేమో...'' 'స్త్రీ శక్తి' పత్రిక యజమానురాలు వ్యంగ్యంగా అడిగింది. ఆవిడ స్త్రీవాది. అరకొర బట్టలేసుకుని సినిమాల్లో గంతులువేసే వాళ్ళంటే మండిపడి, ఏకిపారేస్తుంటుంది. సంగతి కనుక్కుందామని స్వయంగా వచ్చింది.

''అసలు మీరేపాడి వుండాల్సింది మేడం! మీ గొంతు ఎంత మధురంగా ఉంది... ఆ బొంగురుగొంతుతో అదిమి పాడే సింగర్ కంటే మీరే ఎన్ని రెట్లో నయం'' ముప్ఫైళ్ళ మీమా టీవీ ఛానల్ ప్రతినిధి అన్నాడు తన్మయత్వంగా.

శ్రిప్రాఖాన్ బుగ్గలు ఎర్రబడ్డాయి. మేకప్‌తో కాదు... రక్తప్రసరణ అక్కడ అధికమయి.

''ఇప్పుడు అదికాదు బాబూ విషయం... మీకందరికీ ఆనందోత్సాహాల్ని కలిగించే కబురు చెప్దామని పిలిచాను''

''ఏమిటది మిస్ శ్రిప్రా?'' తీవిగా, ఆరాధనగా వినిపించింది ఇంకో యువ కంఠస్వరం.

''నా అభిమానులంటే నాకు ముక్కోటి దేవతలతో సమానం. వారికి భక్తితో వినమ్రంగా విన్నవించుకుంటున్నాను. నేను రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నానని... ఒక కొత్త పార్టీ పెడుతున్నాని. అది ముందుగా రాష్ట్రానికి పరిమితమైనా... త్వరలో జాతీయ పార్టీగా ఎదుగుతుందని నా నమ్మకం''

''వార్నీ! ఇదా నీ ప్లాను. ఏకంగా పీయమ్ అయిపోదామనే...'' పళ్ళు నూరింది స్త్రీశక్తి.

నోటమాట రానట్లు ఉండిపోయారు. చిక్కు ప్రశ్నలతో హేమాహేమీలని హాంఫట్ చెయ్యగల మీడియా ప్రతినిధులు.

''మీ పార్టీపేరు, పాలసీ, మేనిఫెస్టో ఏమిటి మేడం?'' ఎలాగో నోరు పెగల్చుకుని అడిగాడు నడివయసు జర్నలిస్టు.

''మా పార్టీ పేరు బిటికే రాజ్యం. పాలసీ... ప్రజలందర్నీ కలుపుకోవడం. బీదా బిక్కీ, దళిత ప్రజలకీ, ధనికులకీ భేదం లేకుండా చెయ్యడమే మా మానిఫెస్టో'' ధీమాగా పలికింది శ్రిప్రాఖాన్.

''పార్టీ జెండా అజెండా ఏమిటి మేడం?'' పేరులోని అయోమయంని ఆకళింపుచేసుకుంటూ అడిగాడు ఒక లాల్చీ పైజామా వేసుకున్న సిన్సియర్ విలేఖరి.

''జండా ఇదే'' చీర అంచు చూపించి అంది శ్రిప్రా. ఒకదానికింద ఒకటి రంగు రంగుల అంచు చూసి ఇంకొంచెం ఖంగు తిన్నారు ఆ మేధావులు.

''అజెండా మా పియే వివరస్తుంది'' చిరునవ్వు నవ్వింది కాబోయే రాజకీయ నాయకురాలు.

''పేరు చూస్తే ఏదో బిటి... అంటూ జన్యుమార్పిడి చేసిన వంకాయలు, పత్తిల్లాగ వినిపిస్తోంది. మీ పార్టీ కూడా...'' అపశకునం మాటలు అనుకుంటుందేమో మేడమ్ అని నాలిక్కరుచుకుంది, సూటు వేసుకున్న టీవీ అమ్మాయి.

''మా కాదమ్మాయ్! మన పార్టీ... ఇంచుమించు అటువంటి మార్పే రాజకీయాల్లో తీసుకురావాలని మా ఆదర్శం. కానీ ఈ మార్పు ప్రజలకి హాని కలిగించేది కాదు. ప్రజలకి నూతన ఉత్సాహాన్ని కలిగించేది'' సుతారంగా ముడి సర్దుకుంది శ్రిప్రా.

''పేరు, రంగులు వివరిస్తారా మేడమ్?'' అందరూ ఒకేసారి అడిగారు గందరగోళంగా. అయినా సరే మేడంకి అర్థమైపోయింది.

''మన పార్టీపేరు భారతీయ తెలంగాణా తెలుగు కాంగ్రెస్ రాజ్యం'' గర్వంగా రెండుసార్లు గట్టిగా నొక్కి వక్కాణించింది శ్రిప్రాఖాన్.

''ఆ!'' నోరు తెరిచారు అందరూ.

జండాలో రంగులు చెప్పక్కర్లేకుండానే అర్థమైపోయాయి అందరికీ.

''మీరు ముఖ్యంగా ఒక్క విషయం తప్పకుండా రాయాలి. ఏ పార్టీ నుంచయినా సరే ఢక్కామొక్కీలు తిన్న రాజకీయ నాయకులకి మన పార్టీలోకి రావడానికి ఎప్పుడూ ఆహ్వానం సిద్ధంగా ఉంటుంది. పెద్దలందరి సలహాలు, సూచనలూ మాకు కావాలి కదా మరి. అందరికీ తగిన స్థానం తప్పకుండా కల్పిస్తాము'' నిష్క్రమిస్తున్న శ్రిప్రాఖాన్‌ని అలా చూస్తుండిపోయారు మీడియా పర్సనల్.

❖ ❖ ❖

ఉపశృతి: శ్రిప్రాఖాన్ పార్టీ గురించి వినగానే యువకులు అత్యంత ఉత్సాహంగా పార్టీలో చేరారు. తమ దేవతని దగ్గరగా చూడడానికి. ✻

## మొట్టి 'కాయ'

చండశాసనుడు కదా
దేశం బాగుపడుతుందనుకుంటుంటే
వాళ్ళ ముఖాలనుంచి
సమాజ దుర్నీతులపై పెల్లుబికిన ఆగ్రహం
పూర్తిగా విస్ఫోటనం కాకముందే
'గరళం'లా దాన్ని దిగమ్రింగి
అరువు తెచ్చుకున్న నవ్వుల్ని పులుముకొని
అసమర్థులపై, సమర్థతా ప్రశంసల్ని గుప్పిస్తున్నారు
వాళ్ళు!
నేనాశ్చర్యపోయి తేరుకొని
ఏమిటిలా? అని ఆరా తీస్తే...
నున్నటి తలపై 'యాపిల్' సైజంత 'బొప్పి'
విస్పష్టంగా కనిపించింది
అది సింహగానాలు కన్నెరజేసి
ఇనుపసుత్తులతో వేసిన 'మొట్టికాయలని'
విస్పష్టంగా, స్పష్టమైపోయింది
తొలినుంచి దృశ్యాల్ని
ప్రత్యక్షంగా చూస్తూ గమనిస్తున్నా
చెట్టుమీది 'కోతి' కిసుక్కున నవ్వింది!

పాయసం సుబ్రహ్మణ్య మహర్షి